www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 14 | జనవరి | 2025
పేజీలు 8

# సాగునీటి కోసం కొట్లాడింది మేమే..



-మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మాణం అభినందనీయం
-ఎత్తిపోతల శంకుస్థాపన సభలో కూనంనేని

2 లో

# సరిహద్దుల్లో కత్తుల కొట్లాట



-జోరుగా కోడి పందెలు
-ఆగని జూదం.. ఆంధ్రాకు తరలిన తెలంగాణ పందెం రాయుళ్లు
-చేతిలో కోడి ఉంటే ఆపిన తెలంగాణ పోలీస్

ప్రజాపక్షం/ఖమ్మం : కోడి కత్తుల కొట్లాట జోరుగా సాగింది. తెలంగాణ సరిహద్దు ఆంధ్రప్రదేశ్‌లో కోడి పందెల జోరు ఏమాత్రం తగ్గలేదు. అక్కడి ప్రభుత్వం కోడి పందెలకు సంబంధించి ఆంక్షలు లేకపోవడంతో యధేచ్ఛగా పందెలు కొనసాగాయి. అక్కడి ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు పందెలను ఏర్పాటు చేయడం గమనార్హం. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మూడు రోజుల పాటు జరిగే పందెలకు సర్వం సిద్ధం చేశారు. తెలంగాణలో కోడి పందెలపై ఆంక్షలు ఉండడంతో పందెరాయుళ్లు

మిగతా 2లో..

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన





2 లో

-ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు కృషి
-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క
సామాజిక న్యాయం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం
-మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది
-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
10 నియోజక వర్గాలు పచ్చగా ఉండటమే లక్ష్యం
-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి
-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
మంచుకొండ ఎత్తిపోతల పథకానికి ఉప ముఖ్యమంత్రి, మంత్రులు శంకుస్థాపన

సంక్రాంతి శుభాకాంక్షలు
శ్రీ శ్రీనివాస శబరి వైన్స్
ముదిగొండ, ఖమ్మం జిల్లా.
మధు వైన్స్
ముదిగొండ, ఖమ్మం జిల్లా.
శ్రీ వెంకటేశ్వర వైన్స్
ముదిగొండ, ఖమ్మం జిల్లా.
శ్రీ శ్రీనివాస శబరి వైన్స్
వల్లభి, ఖమ్మం జిల్లా.

సంక్రాంతి శుభాకాంక్షలు
ముదిగొండ మండల కంకర మిల్లుల యజమానుల సంఘం
భువన స్టోన్ క్రషర్స్
హనుమాన్ స్టోన్ క్రషర్స్
రామకృష్ణ స్టోన్ క్రషర్స్
అక్షయ్ కన్‌స్ట్రక్షన్ (క్రషర్ & వే బ్రిడ్జి)
పటేల్ స్టోన్ క్రషర్స్
బి.ఎన్.ఆర్. స్టోన్ క్రషర్స్
వెంకటరమణ స్టోన్ క్రషర్స్

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన


ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఇందిరమ్మ రాజ్యంలో పాలన సాగిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. గత ప్రభుత్వంలో అమలు చేయని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుం దని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సాగునీటిని అందించే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. సోమవారం రఘునాథపాలెం మండల పరిధి లోని మంచుకొండ గ్రామంలో రూ. 66 కోట్లతో నిర్మించనున్న మంచుకొండ ఎత్తిపోతల పథకానికి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 10 లక్షలకు పెంచి నట్లు తెలిపారు. రూ.22వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. రూ. 500లకు గ్యాస్ సిలెండర్ పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కూడా ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు త్వరలో రైతు భరోసా క్రింద రూ.12వేలు, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ. 12వేలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని తెలిపారు. ఖమ్మంజిల్లా ప్రస్తుతం వ్యవసాయ ఆధారిత జిల్లా మాత్రంగానే ఉందని గతంలో ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు భద్రాచలం పేపర్‌బోర్డ్స్, సింగరేణి, కెటిపిఎస్, భారజల కర్మాగారం వంటి అనేక పరిశ్రమలు ఉన్నాయని భట్టి తెలి పారు. జిల్లాలు విడిపోయినప్పుడు ఖమ్మంజిల్లాకు ఎటువంటి పరిశ్రమలు లేవని కేవలం వ్యవసాయ ఆధారిత జిల్లాగా మాత్రమే ఉందన్నారు. ఖమ్మంజిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలంటే పరిశ్రమలు ఏర్పాటు కావాలని దానికి అనుగుణంగా ఖమ్మంజిల్లాలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు భట్టి తెలిపారు. ఇందిరమ్మ ప్రభు త్వంలో అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని భట్టి తెలిపారు.

**సామాజిక న్యాయం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**




సామాజిక న్యాయం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు అందించే ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ వాటి నిర్మాణానికి కృషి చేస్తు న్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో నీటిపా రుదల శాఖకు సంబంధించి రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టి నామ మాత్రంగా సాగునీటిని అందించారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజె క్టుకు లక్ష కోట్లు ఖర్చుపెట్టి కొత్తగా ఒక ఎకరానికి నీటిని అందించ లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27వేల కోట్లు ఖర్చు పెట్టి ఒక ఎకరానికి కూడా సాగునీటిని అందించలేదన్నారు. రూ. 8,500 కోట్లు సీతారామ ప్రాజె క్టుకు గత ప్రభుత్వంలో ఖర్చుపెట్టి ఒక ఎకరానికి కూడా నీటిని అందించలేద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు 24 గంటలు పనిచేస్తూ సామాజిక న్యాయం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్నామని తెలిపారు. బిసిల అభివృద్ధికి సర్వే చేపట్టడంతో పాటు సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సి వర్గీకరణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశంలోనే రికార్డు స్థాయిలో 66.07 లక్షల ఎకరాల్లో వరి పంట సాగైందని 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని ఆయన తెలిపారు. ప్రభుత్వమే రైతులు పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో పాటు సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్ కూడా అందించినట్లు తెలిపారు. గతేడాది ఆగ స్టులో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి పంపు హౌస్‌లను ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వంలో కీలకమైన శాఖలు నిర్వహిస్తున్న ముగ్గురు మంత్రులు ఈ జిల్లాకు చెందిన వారు కావడం ఈ జిల్లా ప్రజల అదృష్టమని ఆయన తెలిపారు.

**ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



మార్పు కావాలని ప్రజలు ఇంది రమ్మ రాజ్యాన్ని కోరుకున్నారని దానికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుం దని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలం లోనే ఇచ్చిన హామీల్లో కొన్ని కార్య క్రమాలను అమలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలను ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమా లను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ప్రజలకు ఉపయో గపడే పనులను కాకుండా వారికి లాభం వచ్చే పనులను మాత్రమే చేపట్టారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో అమలు చేయనివిధంగా ప్రజలకు ఉపయో గపడే కార్యక్రమాలు చేస్తున్న ప్రతిపక్షాలు అవాక్కులు, చేవాక్కులు పేలుతున్నా రని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా ప్రజలకు ఇచ్చిన హామీలను ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేస్తామని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలో ఎక్కువగా గిరిజనులు ఉన్నారని ఈ ప్రాంత ప్రజ లకు సాగునీటిని అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభిం చుకోవడం సంతోషకరమన్నారు.

**10 నియోజక వర్గాలు పచ్చగా ఉండటమే లక్ష్యం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని 10 నియోజక వర్గాలు పచ్చగా ఉండటమే తన లక్ష్య మని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలి పారు. గత ప్రభుత్వం లక్షల కోట్లు ఖర్చు పెట్టి కొత్తగా ఒక ఎకరానికి సాగునీ టిని అందించ లేదని ఆయన తెలిపారు. సీతా రామ ప్రాజెక్టు ద్వారా గోదా వరి జలాలను ఉమ్మడి ఖమ్మంజిల్లాకు తీసుకు వచ్చి సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యమన్నారు. వర దలు వచ్చినప్పుడు నీరు వృథాగా పోకుండా మున్నేరు లింక్ కెనాల్ ఏర్పాటు చేసి పాలేరు చెరు వుకు నీటిని తరలించే దుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. 20 సంవత్సరాలుగా మంత్రిగా తన జీవితంలో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 46 మండలాలకు ఏదో ఒక ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించినట్లు ఆయన తెలిపారు. గిరిజన ప్రాంత మైన రఘునాథపాలెం మండలానికి సాగునీటిని అందించేందుకు సాగర్ కాలు వపై మంచుకొండ ఎత్తిపోతల పథకానికి రూ. 66 కోట్లతో శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. రాబోయే మూడు నాలుగు నెలల్లో 2,450 ఎకరాలకు సాగు నీటిని అందించనున్నట్లు ఆయన తెలిపారు. సత్తుపల్లి ట్రంక్ పూర్తయితే సత్తు పల్లి, అశ్వారావుపేట నియోజక వర్గాల సాగు కష్టాలు తీరుతాయని దానికి రూ. 70 కోట్లు అవసరమని వాటిని మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. రైతులు పామాయిల్ సాగు చేపట్టాలని కోరారు. 31జిల్లాల్లో పామా యిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.



**పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టు లను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి తెలి పారు. అపర భగీరథుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరా వును ఆయన సారధ్యంలో రైతులకు సాగునీటిని అందిం చడం అభినందనీయమ న్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రుల సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నామని ఆయన తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిలు రామ సహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, ఎంఎల్‌ఎలు కూనంనేని సాంబశివరావు, మట్టా రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్, జారె ఆదినారా యణ, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, వాంకుడోత్ దీప్లానాయక్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో కత్తుల కొట్లాట

(మొదటిపేజీ తరువాయి)





పందెలను చూసేందుకు ఆంధ్రా సరిహద్దు లకు పరుగులు పెట్టారు. పెద్ద సంఖ్యలో వాహనాలతో ఆంధ్రా సరిహద్దు, ఉమ్మడి కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, హైదరా బాద్ నుంచి కూడా కోడి పందెలకు తరలి పోయారు. సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన కోడి పందెల వద్ద ఎక్కువగా ఆంధ్రా, తెలంగాణకు సంబంధించిన వారు కనిపిస్తున్నారు. కోడి పందెల పేరుతో కోట్ల రూపాయలు చేతులు మారాయి. పందెం వద్ద ఏర్పాటు చేసిన లోపల, బయట మట్కా, పేకాట, ఇతరత్రా జూదాలకు కొదవ లేకుండాపోయింది. కొన్ని పందెం బరుల వద్ద కోడి పందెలు చూసే వారి కంటే జూదాల వద్దనే ఎక్కువగా ప్రజలు కనిపించారు. సరిహద్దుల నుంచి కోళ్లతో తరలి వెళ్లే వారిని తెలంగాణ పోలీసులు నిలిపివేశారు. కోడి ఉంటే కేసులు నమోదు చేశారు. పెనుబల్లి, సత్తుపల్లి, కల్లూరు మండలాల నుంచి వెళ్లే ఆంధ్రా సరిహద్దుల వద్ద తెలంగాణ పోలీసులు పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. పందెం కోళ్లు లేకుండా వెళ్లేవారిపై ఎటువంటి ఆంక్షలు పెట్టలేదు. కోడి పందెలతో పాటు పై పందెలకు సంబంధించి పెద్ద మొత్తంలో నగదు చేతులు మారింది. గతంలో ఎక్కడో చెట్ల క్రింద చాటుమాటున నిర్వ హించే కోడి పందెలు ఇప్పుడు ఆంధ్రాలో యధేచ్చగా సాగుతున్నాయి. కోడి పందెల కోసం ఇండోర్ స్టేడియంలను తయారు చేస్తున్నారు. కంట్రై నర్లతో కోడి పందెలకు తరలి వచ్చే వివిఐపిల కోసం ఏసిలతో కూడిన గెస్ట్ రూములను ఏర్పాటు చేశారు. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో ఏర్పాటు చేసే పందెలు అతి ఖరీదైనవిగా చెప్పుకుంటున్నారు. తెలం గాణ పోలీసుల ఆంక్షల కారణంగా తెలంగాణలో ఉన్న పందెం రాయుళ్లు వారం రోజుల నుంచి తెలంగాణ సరిహద్దు ఆంధ్రా జిల్లాలో తిష్ట వేశారు. మొత్తంగా సంక్రాంతికి జరిగే సాంప్రదాయ కోడి పందె లతో వనాలు జన సందడితో ఉండగా ఆంధ్రా సరిహద్దుకు వెళ్లే తెలం గాణ రహదారులు వాహనాలతో కిక్కిరిశాయి.

# సాగునీటి కోసం కొట్లాడింది మేమే..

ప్రజాపక్షం/ఖమ్మం : నాగార్జున సాగర్ ఎడమ కాలువ డిజైన్ మార్పు కారణంగా కామేపల్లి, కారేపల్లి, ఇల్లందు సహా పలు ప్రాంతాలు సాగునీటికి నోచుకోలేదని వెంకటాయపాలెం వద్ద డీప్ కట్ ఏర్పాటు కారణంగా జిల్లాకు నష్టం జరిగిందని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. సాగునీటి కోసం నల్లమల గిరిప్రసాద్, పువ్వాడ నాగేశ్వరరావు, మహ్మద్ రజబ్‌అలీ, టివి చౌదరి తదితరుల నేతృత్వంలో అనేక పోరాటాలు సాగించామని ఆయన అన్నారు. సోమవారం మంచుకొండ వద్ద ఎత్తిపోతల పథకం శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అప్పటి ఇంజనీర్ కెవిఎల్ రావు వైఖరి కారణంగా జరిగిన నష్టానికి మంచుకొండ ఎత్తిపోతల పథకంతో కొంత మేర న్యాయం జరుగుతుందన్నారు. మహ్మద్ రజబ్‌అలీ ప్రస్తుతం రఘునాథపాలెం మండలంలోనే పాపటపల్లి లో జన్మించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తక్కువ ఖర్చుతో సాగునీటిని అందిం చేందుకు ఖమ్మం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కృషి అభినందనీయమన్నారు. గతంలో మధిర నియోజక వర్గంలోని వందనం, కోదు మూరు, రాఘవాపురం గ్రామాలకు నాగార్జున సాగర్ ఎడమ కాలువపై ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి మల్లు భట్టివిక్రమార్క సాగునీటి కొరతకు పరిష్కారం చూపారని అదే రీతిలో భక్తరామదాసు ఎత్తిపోతల పథకాన్ని కూడా నిర్మించడం జరిగిందని సాంబశివరావు తెలిపారు. ఖమ్మంజిల్లాకు చెందిన మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి తో పాటు ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కలిసి పంచ పాండవుల్లా ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు వేరు కాదని రెండు జిల్లాల అభివృద్ధికి పంచ పాండవులు చేయూతనందించాలని కోరారు.

# మహిళల్లోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకే ముగ్గుల పోటీలు

**ఎస్టీయు నాయకులు గడల భాస్కర్‌రావు**





ప్రజాపక్షం/కొణిజర్ల : మండల పరిధిలోని తనికెళ్లలో సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ముగ్గులపోటీల్లో భాగంగా ఈసంవత్సరం కూడా మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. సిపిఐ కార్యాలయం ఎదుట, బిసి కాలనీ రామాలయం దగ్గర సెంటర్ లలో ముగ్గులపోటీలు నిర్వహించారు. సిపిఐ కార్యాలయం ఎదుట నిర్వహించిన ముగ్గులపోటీల్లో 90 మంది మహిళలు పాల్గొనగా రామాలయం దగ్గర ఏర్పాటు చేసిన ముగ్గులపోటీల్లో 30 మంది మహిళలుపాల్గొన్నారు. మొత్తం 120 మంది మహిళలు సోమవారం ముగ్గులపోటీల్లో పాల్గొన్నారు. సిపిఐ కార్యాలయం ఎదుట నిర్వహించిన పోటీల్లో మొదటి బహుమతి కవిడ పావని, ద్వితీయ బహుమతి అమృత లలిత, తృతీయ బహుమతి తూములూరి ఆమని, చతుర్థ బహుమతి కవిడ మౌనిక, పంచమ బహుమతి తుప్పతి అనూరాధ దక్కించుకున్నారు. వీరితోపాటు ముగ్గులపోటీల్లో పాల్గొన్న మహిళలందరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. రామాలయం దగ్గర పోటీల్లో పాల్గొన్న వారిలో మొదటి బహుమతి జి శ్రావణి, ద్వితీయ బహుమతి జె ప్రశాంతి, తృతీయ బహుమతి కె వేణుశ్రీ, నాల్గవ బహుమతి మమత, ఐదవ బహుమతి టి మోషశ్రీలు దక్కించుకున్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఎస్టీయు ఉపాధ్యాయసంఘం నాయకులు గడల భాస్కర్‌రావు మాట్లాడుతు తనికెళ్లలో ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తున్న ముగ్గుల పోటీలను ఈసంవత్సరం కూడా నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలు గ్రామంలో ఐకమత్యానికి ప్రతీక అని అన్నారు. ఈ పోటీల వలన గ్రామంలోని మహిళలంతా ఒకే చోటుకు చేరడంతోపాటు వారిలో ఉన్న నైపుణ్యాలు పెంపొందించడంతోపాటు ఒకరికి ఒకరు కలుసుకుని ఆప్యాయతతో కలిసి మెలిసి ఉంటారని అన్నారు. ఈ పోటీలు నిర్వహించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గ్రామంలో సంక్రాంతి, ఉగాదితోపాటు పీర్ల పండుగను కూడా కులమతాలకు అతీతంగా ప్రజలందరు కలిసి మెలిసి జరుపుకుంటారని తెలిపారు. సిపిఐ కార్యాలయం వద్ద నిర్వహించిన పోటీలకు న్యాయనిర్ణేతలుగా పెదమళ్ల సత్యనారాయణ, మేకల శ్రీనివాసరావు, పెదమళ్ల విద్యాసాగర్ రామాలయం దగ్గర నిర్వహించిన పోటీలలో న్యాయనిర్ణేతలుగా లేడిబోయిన కళావతి, పేరసాని సుధాశివకుమారి వ్యవహరించారు. ఈకార్యక్రమలో సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు పివిరావు, కవిడ వీరభద్రం, ఉపాధ్యాయసంఘం నాయకులు లేడిబోయిన గోపాల్‌రావు, యాసా సత్యం, పిన్నం పుల్లయ్య, కొర్లపాటి సీతారామయ్య, పసుమర్తి సత్యనారాయణ, బాసా నాగరాజు, బాణోత్ రామారావు, పొట్లపల్లి నరేష్, భూక్యా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో పలు కుటుంబాల చేరిక



ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : మండల పరిధిలోని మామునూరు గ్రామంలోని పలు కుటుంబాలు ఆదివారం రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు దొమందుల సామేలు సమక్షంలో వరికూటి రవి, గంగవరపు కృష్ణారావు ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. మామునూరు గ్రామం నుండి పార్టీలోకి 21 కుటుంబాలు చేరారు. ఈసందర్భంగా ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని అన్నారు. పేదలకు అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన చరిత్ర పార్టీకి ఉందన్నారు. నందమూరి తారక రామారావు ఆశీస్సులతో ఏర్పడిన తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో బలమైన శక్తిగా ఉన్నదని అన్నారు. పార్టీలో చేరిన వారందరూ పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయాలని సూచించారు. ముందుగా పార్టీలో చేరిన వారికి కండవాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గురిజాల సత్యనారాయణ, గూడూరు వెంకటేశ్వరరెడ్డి, దేవరకొండ మోహన్‌రావు, శీలం నాగిరెడ్డి, గోసు రామారావు, మరియా దాస్, అమర్లపూడి చక్రపాణి, రామకృష్ణారెడ్డి, బండారు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# గంగోత్రి న్యూట్రియన్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



ప్రజాపక్షం/జూలూరుపాడు: సంక్రాంతి సంబరాల్లో భాగంగా గంగోత్రి న్యూట్రింట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ వారి ఆధ్వర్యంలో జూలూరుపాడు మండలం గంగారం తండా గ్రామంలో సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలిచిన మొదటి ముగ్గురుకు చీరలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. మరియు పాల్గొన్న అందరికీ కూడా బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఎంతో ఆనంద వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమం మొదటిసారిగా మా ఊర్లో నిర్వహించినందుకు కంపెనీ వారికి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామ పెద్దలు సర్పంచ్ మరియు మండల అధ్యక్షులు ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ రీజినల్ మేనేజర్ సీహెచ్.శ్రీకాంత్, సీనియర్ సేల్స్ ఆఫీసర్ ఆర్. నాగరాజు, డెవలప్మెంట్ ఆఫీసర్ బి. రమేష్ మరియు గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట కాల్వల్లో చెత్త తొలగింపు పనులు ప్రారంభం



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలంలోని సిరిపురం మేజర్ కాలువ పరిధిలోని తెలగవరం మైనర్ కాలువలో చెత్తచెదారం పెరిగి సాగు నీరు పోయేందుకు వీలు లేకుండా అధ్వాన్నంగా తయారైంది. దీంతో రైతులు పండించే మిర్చి, మొక్కజొన్న, వరి పంటలకు నీరు పెట్టుకునేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దృష్టికి తీసుకుళ్లగా వారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారుగూడెం గ్రామాభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ ఆధ్వర్యంలో కాలువ ఇరువైపులా ఉన్న చెట్ల, చెత్తచెదారం, గుర్రపు డెక్కను, పేరుకుపోయిన తూటికాడను తొలగించే పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన క్రీడలు అవసరం

**-దొండపాటి రమేష్, సూరంపల్లి రామారావు**



ప్రజాపక్షం/కొణిజర్ల : క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని చాటుతు ఆరోగ్యకరమైన క్రీడాపోటీలు అవసరమని మాజీ జెడ్పీటిసి సభ్యులు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, కొణిజర్ల మాజీ సర్పంచ్, ఎల్‌డిఎంనా యకు లుసూరంపల్లిరామారావు అన్నారు. ఆదివారం రాత్రి శివ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి జిల్లా షటిల్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణిచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు దేశ సమగ్రతను చాటి యువత ఐకమత్యంతో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వర్ణ రమేష్, సొసైటి వైస్ చైర్మన్ నెల్లూరి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్తారం, కోరిన్ని రామారావు, దొండపాటి సూర్య, రాయల శ్రీకాంత్, కమిటి సభ్యులు శివ, రఫి, సైదులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు షేక్ ఖాసిం**



ప్రజాపక్షం/కొణిజర్ల : చదువుతోపాటు క్రీడల్లో రాణించడం ద్వారా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవచ్చని ప్రగతి శీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా ఉపేందర్, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసిం అన్నారు. మండల పరిధిలోని సాలెబంజరలో సోమవారం యువతీ, యువకులకు కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించిన ఆటలపోటీలను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు క్రీడలు యువతీ యువకుల్లో దేహధారుఢ్యాన్ని పెంచడంతోపాటు స్నేహభావాన్ని పెంపొందించుతాయని పేర్కొన్నారు. విద్య వ్యాపారం కావడంతో క్రీడలకు ప్రాధాన్యత తగ్గిందని అన్నారు. ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు ధనార్జనేధ్యేయంగా పనిచేస్తు కేవలం చదువులకే ప్రాధాన్యనిస్తున్నారని తెలిపారు. క్రీడలకు ప్రయివేటు పాఠశాలల్లో స్థలాలు కూడా లేకపోవడం ఒక కారణమని అన్నారు. ఈకార్యక్రమంలో బంటు లచ్చన్న, రాజు, రమేష్, సైదా, ప్రవీణ్, ఈశ్వర్, శివ, బాలరాజు, డి రాజేష్, బి కుమారస్వామి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన చెన్నకేశవ ఆలయ పాలకవర్గం



ప్రజాపక్షం/చింతకాని : చింతకాని శ్రీచెన్నకేశవ స్వామి దేవాలయ నూతన పాలకమండలి చైర్మన్‌గా ఎండపల్లి శ్రీనివాసరావు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. చైర్మన్‌తో పాటు పాలకమండలి సభ్యులుగా కొమ్మిన్ని రామారావు, దేశబోయిన వెంకటేశ్వర్లు,పెద్ద గౌండ్ల వెంకటనారాయణ,తూము భిక్షం,చెరుకుపల్లి అరుణ,ఫణిహారం శ్రీనివాసాచార్యులు చే ఆలయ ఈవో రామకోటేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికోసం కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు,నాయకులు మడుపల్లి భాస్కర్,కొప్పుల గోవిందరావు,నాగార్జున బొర్రా ప్రసాద్,ఓర్సు వీరభద్రం,మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి,స్థానిక నాయకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీగోదా రంగనాథుల కళ్యాణం



ప్రజాపక్షం/చింతకాని : ధనుర్మాసం సందర్భంగా చింతకాని చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శ్రీగోదారంగ థుల కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ క్రతువును అర్చకులు ఫణిహారం శ్రీనివాసాచార్యులు,గోపీ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.స్వామికి విశ్వకేన పూజ, పుణ్యాహావచనం, రక్షాబంధనం, స్నపనం, పాదప్రక్షాళన, యజ్ఞోపవేధారణ, నూతన వస్త్రాల సమర్పణ, మహా సంకల్పం అనంతరం మాంగల్యధారణతో స్వామివారి కల్యాణాన్ని వేద మంత్రోచ్చారణతో నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ కమిటీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు దంపతులు,పాలకమండలి సభ్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పుష్ప అంటే సిండికేట్ మెంబర్ కాదు.. రైతన్న..?



-నల్లమల్ల ఫారెస్ట్‌లో కాదు.. మన నేలలో ఎర్రచందనం
-పుష్ప సినిమాతో ఎర్రచందనం విలువను ప్రపంచానికి తెలియజేసిన డైరెక్టర్ సుకుమార్
-తిరుమలాయపాలెం అటవీ ప్రాంతంలో ఎర్రచందనం మొక్కల పెంపకం
-ఎర్రచందనం చెట్లు కోసేందుకు ప్రభుత్వ అనుమతి కోసం ఎదురుచూపు
-ప్రభుత్వం అనుమతితో విక్రయించేందుకు సహకరించాలి : రైతు వీరన్న



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ప్రపంచ వ్యాప్తంగా ఇటీవల విడుదలైన పుష్ప సినిమా ఎంత ఘనవిజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిన విషయమే అంత ఘనవిజయం సాధించడానికి ముఖ్య కారణం దర్శకుడు సుకుమార్, నటీనటులు అల్లు అర్జున్, రష్మిక, సమంత, శ్రీలీల, నటించి అలరించిన పుష్ప సినిమా ప్రపంచ దృష్టిని ఆకర్షించడానికి ముఖ్య కారణం ఎర్రచందనం చెట్ల ప్రాముఖ్యతను వాటి విలువను ప్రపంచవ్యాప్తంగా తెలిసే విధంగా దర్శకుడు సుకుమార్ చూపించారు. ఎర్రచందనం అక్రమ వ్యాపారం రాజకీయ నాయకులు వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి హీరో భార్య కు ఇచ్చిన మాటను నిజం చేసేందుకు ప్రభుత్వాన్ని మార్చేసిన స్టోరీని చూశాం అది సినిమా సినిమాలోనే కాదు అంతర్జాతీయ మార్కెట్లో ఎర్రచందనానికి ఎంతో విలువ ఉందని వాటిని ఎన్నో దేశాలు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలుసు, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో రైతు ఎర్రచందనం మొక్కలు నాటి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. మండల పరిధిలోని అజ్మీర్ తండా గ్రామపంచాయతీ రాకాసి తండా కు చెందిన ఓ యువ రైతు బాడిస వీరన్న అతని చిన్న వయసులోనే సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో సుమారు 200 పైగా ఎర్రచందనం, శ్రీ గంధం, మలబార్ వేప, మొక్కలు నాటి సుమారు 15 సంవత్సరాల నుండి వాటి సంరక్షణ తీసుకుంటూ వచ్చాడు. అవి ఇప్పుడు ఏపుగా ఎదిగి కోతకు





సిద్ధంగా ఉన్నాయని వాటిని కోసేందుకు ప్రభుత్వా అనుమతి తీసుకునేందుకు తిరుగుతున్నాడు. వెంటనే అటవీ అధికారులు యువ రైతుకు అనుమతి ఇచ్చి ఎర్రచందనం చెట్లను విక్రయించేందుకు సహకరించాలని ఆయన కోరుతున్నారు. ఎర్రచందనం, శ్రీ గంధం, చెట్ల ద్వారా ఎంతో విలువైన ఔషధాలు తయారవుతాయని మహిళలు వాడే కాస్మోటిక్ లో సుగంధ పరిమళం వెదజల్లే రసాయనాలు ఈ మొక్కల ద్వారా వస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఇంతటి విలువ ఉన్న చెట్లు ఇటీవల రాకాసి తండా లో వచ్చిన భారీ వరదలకు ఆకేరు వరద ఉధృతిలో కొంత భాగం చెట్లు దెబ్బతిన్నాయని వెంటనే ప్రభుత్వం అనుమతి ఇచ్చి చెట్లను కోసేందుకు సహకరించాలని అని ప్రభుత్వం అనుమతిస్తే ఎక్కువ విస్తరణంలో ఎర్రచందనం మలబార్ వేప శ్రీ గంధం మొక్కలు నాటేందుకు కృషి చేస్తానని రైతు బాడిస వీరన్న తెలిపారు.

## వ్యవసాయ ఉత్పత్తులకు సి2 ప్లస్ 50% మద్దతు ధర నిర్ణయించాలి

**ప్రజాపక్షం/వైరా:** రైతు నేత జగ్జిత్‌సింగ్ దలైవాల్‌కు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు సంక్రాంతి బోగి మంటల్లో నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం సోమవారం వైరా సుందరయ్యనగర్ బ్రాహ్మణపల్లిలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు దగ్దం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ నాయకులు పైడిపల్లి సాంబశివ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలంగా వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభంలో ఉన్నారని అన్నారు. స్వామినాధన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర సి2 ప్లస్ 50% సమగ్ర ఉత్పత్తి ఖర్చుకు అదనంగా 50% కలిపి నిర్ణయం చేసి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానం వ్యతిరేకిస్తూ గిట్టుబాటు ధరలకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ 49 రోజులు నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జిత్‌సింగ్ దలైవాల్ ప్రాణాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ప్రైవేటు వ్యవసాయ మార్కెట్ విధాన పత్రంలో అనుమతి ఇవ్వడం ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థను నాశనంచేయుటకు దారితీస్తుందని అన్నారు. రైతులు ఐక్యంగా నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం రద్దు కోసం



పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి బొంతు సమత, కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యనమద్ది రామకృష్ణ, తోట నాగేశ్వరరావు, రుద్రాక్షల నరసింహచారి, వడ్లమూడి మధు, తోట కృష్ణవేణి, మల్లెంపాటి ప్రసాద్, మాడపాటి రాజేష్, అమరనేని కృష్ణ, షేక్ పాషా, పైడిపల్లి నాగేశ్వరరావు, కొంగర సుధాకర్, దేవభక్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలి

**ప్రజాపక్షం/వైరా:** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీ పరిధిలో పేదలకు వర్తింపజయాలని, పేదలందరికి జాబ్‌కార్డులు ఇచ్చి రూ.12వేలు ఇవ్వాలని సిపిఎం వైరా డివిజన్‌కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్‌చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని రేచర్ల బజార్ నందు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ఇంటింటికి సిపిఎం కార్యక్రమం నిర్వహించారు. ఈస ందర్భంగా వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎం పార్టీని ఆదరించాలని, భవిష్యత్ పోరాటాలు సహకరించాలని, సమిష్టిగా పోరాడితేనే ప్రజలు సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించకపోతే మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు వేల పేద కుటుంబాలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీలోని పేదలందరికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా



పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల మోహన్‌రావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుమ్మా నర్సింహారావు, మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటి, అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎఎంసి చైర్మన్‌గా హన్మంతరావు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఖమ్మం నియోజక వర్గం వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన యరగొర్ల హన్మంతరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ అయిన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ పదవి బిసి జనరల్‌కు రిజర్వు అయింది. యరగొర్ల హన్మంతరావును ఛైర్మన్‌గా తల్లాడ రమేష్‌ను వైస్ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. బానోత్ రమేష్, రెంట్యాల ప్రసాద్, వడ్లమూడి శైలజ, యనిగండ్ల బాబురావు, షేక్ లతీఫ్, తమ్మిని నాగేశ్వరరావు, అంగడాల నర్సింహారావు, చెరుకూరి సీతారాములు, అంగోత్ చిట్టిబాబు, బానోత్ బీమా నాయక్, మొర్రిమేకల నాగేశ్వరరావు, బోజడ్ల సత్యనారాయణను సభ్యులుగా నియమించగా వి. వెంకటాయపాలెం సహకార సంఘ అధ్యక్షులు ఖమ్మం మార్కెటింగ్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఖమ్మం కార్పోరేషన్ ఛైర్మెన్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్లుగా కొనసాగనున్నారు. హన్మంతరావు ఆది నుంచి తుమ్మల నాగేశ్వరరావు అనుచరునిగా ఉన్నారు. టిడిపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ ఇలా ఏ పార్టీలో ఉన్నా తుమ్మల నాగేశ్వరరావు అనుచరునిగానే కొనసాగారు. గత ఎన్నికల్లో వెంకటాయపాలెం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అంతకు ముందు హన్మంతరావు సతీమణి పద్మ రఘునాథపాలెం మండలం వైస్ ఎంపిపిగా పనిచేశారు.

## కోడి పందేల స్థావరాలపై దాడులు

**ప్రజాపక్షం/ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం మెట్లగూడెం వద్ద జరుగుతున్న కోడి పందెలపై పోలీసులు దాడి చేశారు. పెద్ద మొత్తంలో నగదు, సెల్‌ఫోన్లు, కోళ్లను స్వాధీనం చేసుకుని ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం కోడి పందెల నిర్వహణపై తీవ్ర ఆంక్షలు విధించిన నేపథ్యంలో కోడి పందెలు నిర్వహించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పోలీసులు జరిపిన దాడిలో రూ. 60వేల నగదు, 18 కోళ్లు, ఎనిమిది సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు

**-బొర్రా రాజశేఖర్**



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండుగ ప్రతిఒక్కరి కుటుంబాల్లో నూతన ఉత్తేజాన్ని నింపాలని బొర్రా రాజశేఖర్ అన్నారు.

## సంక్రాంతి పండుగ మీ కుటుంబాల్లో సంతోషాన్ని నింపాలి

**-పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు**



**ప్రజాపక్షం/వైరా:** సంక్రాంతి పండుగ ప్రతిఒక్కరి కుటుంబాల్లో సంతోషాన్ని నింపాలని టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు అన్నారు. ఈ సందర్భంగా కట్ల రంగారావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని, ఈ సంక్రాంతిఇ పండుగ మీ కుటుంబాల్లో నూతన ఉత్తేజాన్ని నింపాలని అన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు : మాదినేని సునీత



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ ప్రజలకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు కార్మికులకు స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులకు ప్రతిఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత తెలలిపాఉ. ఈ సంక్రాంతి పండుగ ప్రతిఒక్క కుటుంబంలో సంతోషం నింపాలని ఆమె కోరారు.

## సంతోషంగా సంక్రాంతి జరుపుకోవాలి : సైదులు



**ప్రజాపక్షం/వైరా:** ప్రతిఒక్కరూ సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలని కాంగ్రేస్ పార్టీ పట్టణ నాయకులు ఫణితి సైదులు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ప్రజలకు ఫణితి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు : జైపాల్



**ప్రజాపక్షం/వైరా:** ప్రజలందరూ సంక్రాంతి శుభాకాంక్షలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రతిఒక్కరికి పేరుపేరునా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నానని వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతిఒక్క కుటుంబంలో సంతోషం నింపాలని ఆయన కోరారు.

# పల్లెల్లో, పట్టణాల్లో సంక్రాంతి సందడి

-కోడి పందాలు, పేకాట కోసం ఆంధ్రాకు పందెం రాయుళ్లు
-రంగవల్లులు, గొబ్బెమ్మలు, భోగిపళ్ళతో ముంగిళ్ళ అలంకరణ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఎప్పుడెప్పుడా అంటూ ఎదురుచూసిన సంక్రాంతి పండుగ రానే వచ్చింది. పల్లెలు, పట్టణాలలో సంక్రాంతి సందడి మొదలైంది. మూడు రోజులు పాటు సంక్రాంతి పండగ జరగనుండగా, మొదటిరోజు పండుగను పల్లెలు, పట్టణాలలోని ప్రజలు ఆహ్లాదంగా ప్రారంభించారు. ఇండ్లను సుందరంగా అలంకరించి, రంగవల్లులతో ముంగిళ్ళను తీర్చిదిద్ది, గొబ్బెమ్మలు, భోగిపళ్ళతో అతి సుందరంగా ముస్తాబు చేశారు. అర్ధరాత్రి వరకు కేరింతల కొట్టిన చిన్నారులు తెల్లవారుజామున భోగిమంటలతో పండుగ జోష్ ను తీసుకువచ్చారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా పట్టణాలలోని ప్రధాన రహదారులన్నీ గత మూడు రోజుల నుండి రద్దీగా మారాయి. వస్త్ర దుకాణాలు, చెప్పుల షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు ఇలా ప్రతి షాపు ముందు ప్రజలు తండోపతండాలుగా ఉండడంతో వ్యాపారుల్లో కూడా సంతోషం వెల్లివెరిసింది. భోగి పండుగ నాడు పట్టణాలు బోసిపోయాయి.



**సంక్రాంతికి ముస్తాబైన ఆంధ్రాసరిహద్దు గ్రామాలు...**

మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగ జరగనుండగా ఆంధ్రాలోని తెలంగాణ సరిహద్దు గ్రామాలు కోడిపందాలకు ముస్తాబైనాయి. తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన సీతానగరం, రాఘవాపురం, చింతంపల్లి, చాట్రాయి, తిరువూరు ప్రాంతంలోని కాకర్ల తదితర గ్రామాలలో కోడి పందెం బిరులు సిద్ధమవ్వడంతో పందెం రాయుళ్ళంతా ఆంధ్రకు పయనమయ్యారు. పోలీసులు సరిహద్దు ప్రాంతాలలో పటిష్ట నిఘా ఏర్పాటు చేసిన పందెం రాయుళ్లు మాత్రం తెలంగాణలో మాయమై ఆంధ్రాలో ప్రత్యక్షమయ్యారు. మొదటి రోజు జరిగిన సంక్రాంతి సంబరాలలో భారీగా కోడి పందాలు, పేకాట, ఎరుపు, నలుపు ఇతరత్రా ఆటలు బహిరంగంగానే సాగాయి. వేల సంఖ్యలో కోడిపుంజులు మృత్యువాత పడ్డాయి. పందెం రాయుళ్లలో కొందరు జేబులు నింపుకోగా మరికొందరు జేబులు ఖాళీ చేసుకుని రేపటి రోజు కోసం తిరిగి తమ స్వగ్రామాలకు పయనమయ్యారు.

# జోరుగా కోడి పందేలు..!

**చేతులు మారుతున్న కోట్ల రూపాయలు**

**ప్రజాపక్షం/మణుగూరు రూరల్:** ఉభయ గోదావరి జిల్లాల్లో కోడిపందేలు జోరుగా కొన సాగుతున్నాయి. ఎక్కడికక్కడ బరులు సిద్ధం చేసి నిర్వాహకులు పందేలు నిర్వహిస్తున్నారు. దీంతో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. పందేల్లో సాధారణ ప్రజలతో పాటు ప్రముఖులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఇక పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ తమిళనాడు, కర్ణాటక నుంచి కూడా చాలామంది ఆసక్తితో కోడిపందేల కోసమే గోదావరి జిల్లాలకు రావడం విశేషం. రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, భోగిమంటలు, పిండివంటల సమ్మేళనమే సంక్రాంతికి పండగ చిహ్నాలు. అయితే సంక్రాంతి పండుగ సందర్భంగా కోళ్ల పందాలతో పల్లెలు కళకళలాడుతు సంతోషకర వాతావరణం నెల కొని ఉంటుంది. కోడి పందేల సరదాల కోసం నగరాలన్నీ పల్లెల వైపు పరుగులు తీస్తుంటాయి. భారతీయులందరు సంక్రాంతి పండుగ వేళ, పల్లె ప్రాంతాలు పిల్లా పాపలతో కళకళలాడుతు కనిపిస్తుంటాయి. ఈ నేపథ్యంలో కోడిపందాదేలలో పందెం రాయుళ్లు కోళ్లకు కత్తులు కట్టి ఇరువురు పందెం రాయుళ్ళు కోళ్లను బరిలో దింపుతారు. అప్పుడు మొదలవుతుంది రెండు కోళ్ళు ఒకదానికి ఒకటి ఎదురెదురు కొట్టుకుంటుంటే రక్తాలు కారుతూ రెండిట్లో ఒకటి సొమ్మసిల్లి రక్తస్రావంతో నేలకొరిగిపోవడంతో వికృత చేష్టలతో పందెం రాయుళ్లు ఆనందోత్సాహాలు జరుపుకుంటూ లక్షల డబ్బులు చేతులు మార్చుకోవడం అక్కడ ఆనవాయితీ. జీవహింస చేయరాదు అని రాష్ట్ర ప్రభుత్వం కోళ్లకు కత్తులు కట్టుకోకుండా పందెం ఆడుకోవడానికి అనుమతిలిస్తే కొంత మంది రాజకీయ ప్రముఖులు అధికారులకు డబ్బుల ఎర చూపి బాహాటంగానే కోళ్ల పందాలు ఆడడం ఆనవాయితీగా సాగుతోంది. ఏదేమైనాఆనందాలు, సిరి సంపదలతో దేశ ప్రజలు, పల్లెలు సుభిక్షంగా ఉండాలని కోరుకుందాం.



# ఘనంగా గోదాదేవి కళ్యాణం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో పలు గ్రామాల్లో ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మంద్రాజుపల్లి గ్రామంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ప్రత్యక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు బొర్రా కృష్ణ, తుమ్మ ఉపేందర్, నెల్లూరు రంగనాయకమ్మ, గుండు వేంకన్న భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కాకర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీని నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో గ్రామానికి చెందిన 70 మంది మహిళలు పాల్గొన్నారు. ఫస్ట్ ప్రైజ్ నగదు పారితోషికం రూ. 3,116 పి.హారిక గెల్చుకోగా సెకండ్ ప్రైజ్ ఎస్. రేఖ రూ. 2,116, థర్డ్ ప్రైజ్ రూ. 1,116 జి. ధనలక్ష్మి దక్కించుకున్నారు. ప్రత్యేక బహుమతికి ఎంపికైన శిరీషకు రూ. 600 విలువగల చీరను నిర్వాహకులు బహుకరించారు. విజేతలతో పాటుగా ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు. ముగ్గుల పోటీకి న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయిని లక్ష్మి , గ్రామ ఉపసర్పంచ్ పువ్వాళ్ల మమత, నిర్మల వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు మాచర్ల భారతి పాల్గొన్నారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం సత్తుపల్లి కస్తూరిరామ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చావా సత్యప్రసాద్, డాక్టర్ కొప్పుల తులసి చేతుల మీదుగా నిర్వాహకులు జరిపించారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, ఐద్వా మండల కమిటీ సభ్యులు వేపులపాటి పుష్పావతి, బండి సత్యవతి, ఆంగోతు చిట్టెమ్మ, లక్ష్మి , రేఖ, వెన్నెల, వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు, వేపులపాటి కుమారస్వామి, బండి వేలాద్రి పాల్గొన్నారు.

# ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి పోలీస్‌స్టేషన్ నందు సోమవారం ప్రజాపక్షం 2025 నూతన క్యాలెండర్‌ను ఎస్సై రమణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్జలు చైతన్యవంతం చేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతూ ప్రభుత్వానికి ప్రజలకు మ ధ్య వారధిగా ప్రజాపక్షం పనిచేస్తుందని అన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న అవినీతిని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రిక సేవలు వెలకట్టలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం రిపోర్టర్ చంద్రగిరి ప్రసాదరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

-కూచిపూడి నాట్యం చేసి అబ్బురపరిచిన యోగ్యశ్రీ





**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండల కేంద్రమైన ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఏన్కూరుకు చెందిన వారాహి బాల భగవద్గీత సేవా వాహిని కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు, విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మౌనిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం పట్టణానికి చెందిన యోజ్ఞశ్రీ కూచిపూడి నాట్యం చేసి చూపరులను ఆకట్టుకుంది. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి, రెండు, మూడు డ్రాయింగ్‌లో అత్యంత కనబరిచిన వారికి కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాంబాబు శర్మ, రంగాచార్యులు, కిషక్షర్ కుమారాచార్యులు, కిరణ్ కుమారాచార్యులు, కమిటీ సభ్యులు బేతుమల్ల నరసింహారావు, శివ, వైదేహి, చైతన్య, పూర్ణచంద్రరావు, తమ్మన మురళి, ఆవుల నరసయ్య, అరుణ, మంగతాయారు, శివలీల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమాదిగ సదస్సును జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ఏన్కూరు:** ఈ నెల16న జరిగే మందా కృష్ణమాదిగ సదస్సును జయప్రదం చేయాలని ఏన్కూరు ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు యంగల నరేష్‌మాదిగ అన్నారు. ఏన్కూరు మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యంగల నరేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీలోని 59 ఉపకులాలకు సమన్యాయం జరగాలని ఆయన కోరారు. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో పటిష్టంగా అమలుపరచుకునేందుకు ప్రజా ఉద్యమనేత, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ ఈ నెల16న ఏన్కూరులోని సాయి ఠాగూర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఖమ్మం జిల్లా ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతారని అన్నారు. ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు దామెర్ల వీరయ్య మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు దామెర్ల వీరయ్య మాదిగ, మాజీ మండల అధ్యక్షులు పూర్ణకంటి నాగరాజు మాదిగ, నాయకులు పిల్లలమర్రి రాంబాబు మాదిగ, మంగళపూడి రాజ్‌కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండల పరిధిలోని గార్లవొడ్డు గ్రామంలో స్వయంభు వెలిసిన లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుండే అర్చకులు అమ్మవారి కళ్యాణం సందర్భంగా అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి కళ్యాణం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని కళ్యాణాన్ని తిలకించారు. వచ్చిన భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం పట్టణానికి చెందిన భక్తులు పసుపులేటి విజయ్, సుమన్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. విజయ్ సుమన్ గార్లవొడ్డు ఆలయానికి రూ.40వేలు విలువ గల స్వామి వారి కళ్యాణ పీట తయారు చేయించి ఆలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వేణుగోపాలచార్యులు, నాగరాజచార్యులు, కిరణ్ కుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం భట్టి**



**ప్రజాపక్షం/ మధిర :** మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం మధిర మండలంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మధిర మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో ఎంజిఎన్ఆర్‌జిఎస్ కింద రూ.18లక్షలతో చేపడుతున్న అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సిరిపురం గ్రామంలో ఎంజిఆర్‌జిఎస్ నిధులు రూ.18లక్షలతో నిర్మించనున్న సిసిరోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.5కోట్లు నిధులు మంజూరు చేసిన సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో భట్టికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. మధిరను తెలంగాణలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ముందుగా డిప్యూటీసిఎం భట్టికి ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మధిరలో ప్రముఖ వైద్యులు, రిటైర్డ్ డిఎంహెచ్‌ఓ డాక్టర్ కొండలరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎకేఆర్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ను, హాస్పటల్‌లోని మదర్‌థెరిసా విగ్రహాన్ని డిప్యూటీ సిఎం భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు హాస్పటల్ ఏర్పాటు చేయటం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ సంక్రాంతి అందరీ జీవితాల్లో వెలుగులు నింపాలి

**-కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని**



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఈ సంక్రాంతి పర్వదినం అందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా ఆకాంక్షింస్తూ పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం నిండిన జీవితందక్కాలని, పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసికట్టుగా సంతోషాన్ని పంచుకోవాలని అన్నారు. రైతులు, కార్మిక సంక్షేమం, విద్య, వైద్యం అభివృద్ధి వంటి అంశాల్లో నియోజకవర్గం ముందడుగు వేయడంలో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. పండుగ వేళ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ప్రభుత్వ శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# బౌద్ధ క్షేత్రం వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** దక్షిణ భారతదేశంలో కెల్లా అతి పెద్ద బౌద్ధ క్షేత్రం వద్ద కనిస సౌకర్యాలు కల్పించాలి అని బౌద్ధ భిక్షువు బంతేజి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బౌద్ధ క్షేత్రం వద్ద బుద్ధ పౌర్ణమి సందర్భంగా బుద్ధ ప్రవచనాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బౌద్ధ క్షేత్రం వద్ద కనిస సౌకర్యాలు త్రాగు నీరు, మరుగుదొడ్లు సౌకర్యలను కల్పించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బౌద్ధ క్షేత్రం పై ప్రత్యేక నిధులు తో అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పెద్దపాక వెంకట్, బిఎస్ ఐ మండలం నాయకులు పగిడికత్తుల ఈదయ్య, బొడ్డు బాబురావు, వెంకన్న, నవీన్, వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంటింటి కల నెరవేరుతుంది..

**ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి**



**ప్రజాపక్షం/కూసుమంచి :** రాష్ట్రంలో ప్రతి పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పోగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో రాష్ట్రంలోనే మొట్ట మొదటిగా నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇంటిని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈనెల 26 నుంచి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించనుందని, 72 గజాల్లో 400 ఎస్ఎఫ్ టి లో ఇందిరమ్మ నమూనా ఇంటిని రూ.5లక్షల వ్యయంతో రాజకీయ పార్టీలు, కులాలు మతాలకతీతంగా రాష్ట్రంలో పేదవాడు అయితే చాలని, పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డివో, హౌసింగ్ శాఖ, వివిధ శాఖ అధికారులు, పొంగులేటి వ్యక్తిగత సహాయకుడు తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి,మాజీ ఎంపిపిలు బానోత్ శ్రీనివాస్ నాయక్, రామసహాయం వెంకట్ రెడ్డి, జూకూరు గోపాల్ రావు, మాజీ ప్రజా ప్రతినిధులు మాదాసు ఉపేందర్ రావు, చాట్ల పరుశురాం, నాయకులు మహమ్మద్ ఆఫీస్ ఉద్దీన్, జొన్నలగడ్డ రవి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగభాగ్యాల భోగి

**- రంగవల్లులతో మురుస్తున్న వాకిళ్లు**
**- వీధుల్లో గంగిరెద్దుల విన్యాసాలు**



**ప్రజాపక్షం/భద్రాచలం :** భోగ భాగ్యాల భోగిని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాధి రాష్ట్రాల్లో జరుపుకునే అతిపెద్ద పండుగ సంక్రాంతి. నాలుగు రోజుల పండుగగా జరుపుకునే ఈ పండుగలో మొదటి రోజు భోగి పండుగ ఉంటుంది. ఈ సందర్భంగా తెల్లవారుఝామునే లేచి పెద్ద ఎత్తున భోగి మంటలు వేశారు. ఈ భోగిమంటల వెనుక ఆరోగ్య ప్రయోజనాలు కూడా దాగుండటంతో ప్రజలు జిల్లా వ్యాప్తంగా ఈ పండుగను ఆచరించారు. గంగిరెద్దుల విన్యాసాలు వీధుల్లో కళను నింపాయి. వ్యవసాయ పనులు ముగించుకుని రైతులంతా ఇళ్ల వద్ద ఉండే సమయంలో ఈ పండుగ రావడంతో ప్రతీ ఇంట్లోనూ పండుగ వాతావరణం కనిపించింది. దూర ప్రాంతాల నుండి అంతా స్వగ్రామాలకు చేరుకుని పండుగ సంబురాల్లో మునిగితేలారు. ఈ పండుగలో భాగంగా ప్రతీ వాకిలి రంగవల్లులతో అంతంగా తయారు తయారైంది. రంగురంగుల ముగ్గులు వేసి వాటిలో గొబ్బెమ్మలు, రేగుపండ్లతో పాటు కూరగాయలు, నవధాన్యానాలు పెట్టారు. వీధుల్లో తీరిగే కోళ్లు వేసిన ముగ్గుల్లో పెట్టిన ధాన్యాలు, రేగిపండ్లు తింటుంటే పిల్లలు కేరింతలు కొట్టారు. తెల్లవారు ఝూమునే లేచి తలారా స్నానాలు ఆచరించి ఇష్టదైవానికి, పెద్దలకు దండాలు పెట్టుకుని పండుగ పనుల్లో అంతా బిజిబిజీగా గడిపారు. పిల్లల కేరింతలు, చుట్టాల కబుర్లు, ఇరుగు పొరుగు పలుకరింపులు, ఇచ్చిపుచ్చుకునే పిండి వంటలతో భోగి పండుగా జిల్లాలో ఘనంగా జరిగింది. నేడు జరిగే సంక్రాంతి వేడుకను అత్యంత వైభవంగా జరుపుకునేందుకు ప్రజల సిద్ధపడుతున్నారు. ఇప్పటికే నూతన వస్త్రాలు, బంగారు ఆభరణాలు కొనుగోళ్లు చేశారు. సంక్రాంతి పర్వదినాచారంలో భాగంగా వంటలను సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలోని అన్ని ముఖ్య దేవాలాయల్లో నేడు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి. ఆ మరుసటి రోజు వచ్చే కనుమ కోసం పెద్ద ఎత్తున నాటు కోళ్లతో పాటు పల్లెల్లో సంయుక్తంగా మేకపోతులను కొనుగోలు చేశారు. కనుమ రోజు మాంసాహారాలు భుజిస్తారు కాబట్టి ఆ రోజు విధు భోజనాలకు ఏర్పాట్లు సాగుతున్నాయి.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ తల్లి నీడలో... అంటూ 2009 2010 టెన్త్ బ్యాచ్ చెందిన కామంచికాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం కలుసుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. వివిధ రంగాలలో స్థిరపడిన వారంతా ఒకేచోటకు చేరుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను, తీపి గుర్తులను నెమరవేసుకుంటు రోజంతా ఆనందంగా గడిపారు. అలాగే తమకు విద్యనేర్పిన గురువులను సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు, రవి, వీరయ్య, విద్యార్థులు ఉసికల రవి, జంగల శరత్, గుండ్ర భరత్, ప్రవీణ్, వినయ్, జగదీష్, ఉపేందర్, వెంకట కృష్ణ, ప్రవీణ్, మాధవి, ఆశ, మానస, స్వప తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా చండీ హోమం



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** పౌర్ణమిని పురస్కరించుకొని కేశవాపురంజగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము(పెద్దమ్మగుడి) నందు చండీ హోమం సోమవారం దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో, వేద మంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొని వచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీ హోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హోమంలో 16 మంది దంపతుల ఒక్కొక్కరు రూ 2516 రుసుము చెల్లించి చండీహోమంలో పాల్గొన్నారు. చండీహోమం అనంతరం అర్చకులు, వేద పండితులు చండీ హోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. అనంతరం చండీహోమం చేసుకున్న, వ్రతంలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ చేశారు.

**అమ్మవారికి వైభవంగా భోగిపండ్లతో అభిషేకం...**

కేశాపురంజగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము(పెద్దమ్మగుడి)లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజనీకుమార్ ఆదేశాల మేరకు భోగి పండుగను పురస్కరించుకొని అమ్మవారికి భోగిపండ్లు(రేగుపండ్లు, పుష్పాలు)లతో అభిషేకించారు. తొలుత అర్చకులు, సిబ్బంది, భక్తులు భోగిపండ్లతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన పిదప అమ్మవారికి భోగిపండ్లు అభిషేకించారు. పూజల అనంతరం భక్తులకు అమ్మవారికి అభిషేకం చేసిన భోగిపండ్లను వితరణ చేశారు.

# లబ్ధిదారుల ఎంపికలో అధికారుల భాగస్వామ్యం తప్పనిసరి



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వస్తుంది ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించి ఈనెల 26న మరో నాలుగు పథకాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలను అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు ఎంపిక చేయాలని సూచించగా జిల్లా కలెక్టర్ ముజామిల్కాన్ ఆదేశాల మేరకు రుమలాయపాలెం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఐకెపి, ఐసిడిఎస్, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్మిస్తున్నట్లు ఎంపీడీవో సిలార్ సాహెబ్ తహసిల్దార్ పి.వి.రామకృష్ణ తెలిపారు. మంగళవారం ఉదయం 9:30 గంటలకు తిరుమలాయపాలెం సమావేశం ప్రారంభం అవుతుందని సమయపాలన పాటించి తప్పనిసరిగా ప్రభుత్వ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఐకెపి సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది వ్యవసాయ శాఖ ఏఈవోలు హాజరుకావాలని దీనిలో ఈనెల 26న అమలు చేసే నాలుగు పథకాల సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. పండుగ పేరుతో ఎవరికి సెలవులు అనువదించబడవని వారు తెలిపారు.